"కుసుమా"

"మాట్లాడవేం..."

"ఏమిటి మాట్లాడమంటావు."

నేను వొచ్చేవరకు రాలేదు రాలేదు అంటావు— తీరా వొచ్చిన తర్వాత యిలా మూగనోము పట్టి కూర్చుంటావు.

"ఏం కాదు..."

"ఏంకాదు ఏమిటి.. ఎంత సేపు యిలా ఒకర్నొకరు చూస్తూ కూర్చుంటాం..."

"అది కాదు శేఖర్ నేనోదో ఆలోచనలో ఉండిపోయాను..."

"ఇది చాలా బావుంది.. నన్ను ఎదురుగా పెట్టుకుని నీలోకంలో నువ్వు విహరిస్తూ ఉంటావన్నమాట.. ఇంతకీ ఏమిటో ఆ ఆలోచనలు... నాతో చెప్పకూడనివా..?

"కాదు... మనిద్దరికి సంబంధించినవే..

"ఏమిటవి...?"

"...." మాట్లాడలేదు కుసుమ.

"చెప్పు సుమా..." రెట్టించేడు శేఖర్.

"నేనొకటి అడుగులాను కాదనవు కదా?... నెమ్మదిగా అంది కుసుమ.

"అడుగు..."

"నువ్వు నన్ను..." ఆపేసింది కుసుమ.

"ఆపేశావెందుకు.. చెప్పు..."

'.....'మాట్లాడలేదు.. ఆలోచిస్తూ ఉండిపోయింది.

"నేను చెప్పనా నువ్వు చెప్పబోయే దేమిటో...?" శేఖర్ అన్నాడు.

"శేఖర్..." ఆమెగుండె వేగంగా కొట్టుకుంది.

"నువ్వు నన్ను పెళ్ళి చేసుకుంటావా.. అని కదూ నీ ప్రశ్న?"

"అవును..." నెమ్మదిగా అంది.

"ఇన్నాళ్ళు లేని సందేహం యిప్పుడెందుకు వొచ్చింది సుమా..."

"ఏం లేదు శేఖర్... రోజూ యింట్లో అబద్ధాలు చెప్పలేక పోతున్నాను. అంతేకాదు... కాలేజీలో కూడా చెడ్డపేరు వొచ్చేట్టుంది."

"ఇంతకాలం మీ యింట్లో తెలియదా?.." ఆశ్చర్యంగా అడిగేడు శేఖర్.

"తెలియదు..."

"ఎందుకు తెలియదు?"

"నేనే తెలియనివ్వలేదు..."

"అదే ఎందుకని అడుగుతున్నాను.."

"వొద్దు శేఖర్.. నన్ను ఎందుకు అని అడగొద్దు. చెప్పాలంటే చాలా చెప్పాల్సి వొస్తుంది. కాని ఒకే వొక విషయం కన్ఫర్మ్ అయిన తర్వాత యింట్లో చెబ్దామనుకున్నాను.."

"ఏమిటది..?"

"అదే మనిద్దరి పెళ్ళి విషయం.."

"సుమా.." ఆమె చెయ్యి చేతిలో తీసుకుని అన్నాడు శేఖర్..

"నేను నిన్ను తప్పకుండా పెళ్ళి చేసుకుంటాను. నీకు తెలియదేమో.. ఓ విషయం అది నీ సంగతి యిది వరకే మా యింట్లో చెప్పాను. మానాన్నగారి సంగతి నీకు తెలుసుకదా. ఆయన యిలాంటి విషయాల్లో ఫార్వర్డ్. ఆయన నాకు ఫ్రెండ్‌లా వుంటారుగాని తండ్రిలా అధికారం చెలాయించరు. ఆయనే ఓసారి అన్నారు 'పిల్లలకు కొంత వయసు వొచ్చిన తరువాత తండ్రి ఓ స్నేహితుడిలా వుండాలిగాని డిక్టేటర్‌లా తన అభిప్రాయాలని వాళ్ళపై రుద్ద కూడదూ' అని. యిప్పటికైనా నన్ను నమ్ముతావా సుమా.." ఆమె చెయ్యిని నెమ్మదిగా నొక్కి వదిలేసేడు.

ఆమె కంఠంలో కృతజ్ఞతా భావం, ఏదో అనిర్వచనీయమైన ఆనందంతో ఆమెకు మాటలు కరువయ్యేయి.

"థాంక్యూ శేఖర్.." ఇక ఆపై మాట్లాడలేక పోయింది.

"ఇప్పుడో డ్యూయేట్ పాడుకుందామా.."అన్నాడు శేఖర్.

"ఎందుకూ.." అమాయకత్వం నటిస్తూ అంది.

"ఎందుకు...ఎందుకో నీకు తెలియదూ.. ఇదే తెలుగు సినిమాల్లో అయితేనా.. ఈ పాటికి కాశ్మీర్లోనో, వూటీలోనో చెవులు హోరెత్తేలా పాడు కుంటూ ఉండి వుండేవారు యిలాంటి విషయాలు తెలిసిన తర్వాత...

"జగమే నందన వనము.. ఇలాంటివేనా.."

"అబ్బా నీకు చాలా తెలుసునే.." ఆశ్చర్యపో యేడు.

"ఇక వెళ్దామా.." వాచీ చూసుకుంటూ అంది.

"ఎంత అయింది టైము.."

"ఏడు.."

"అబ్బా అప్పుడేనా.."

"ప్లీజ్.. మాఅమ్మ నాకోసం ఎదురు చూస్తుం టుంది..

అయిష్టంగానే లేచాడు శేఖర్.

"అమ్మా.."

సోఫాలో కూర్చుని పేపరు చూస్తున్న శారదమ్మ గారు తలెత్తి చూశారు.

"ఏమిటమ్మా.."

"మరి.. మరి.."

ఆవిడకు అర్థమయింది కుసుమ ఏదో చెప్పడా నికి సంశయిస్తున్నట్లు.

"ఇలారా.." దగ్గరగా కూర్చోబెట్టుకుని అనున యంగా అడిగింది.

"చెప్పమ్మా సుమా.."

"నేనూ శేఖర్ ప్రే.. ప్రేమించుకున్నాం.. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాం.."

"సుమా.."

"అవునమ్మా.. నేను శేఖర్‌నే పెళ్ళి చేసుకుం టాను. మా యిద్దరి అభిరుచులూ, అభిప్రాయాలూ కలిశాయి."

"కలిశాయి.. నిజమే.. కాని అతని తండ్రికి కట్నం పుచ్చుకోవాలన్న కోరిక ఉందోలేదో నీకు తెలుసా.."

"లేదమ్మా.. ఆయన అలాంటి వారు కాదు.."

"నన్ను పూర్తిగా చెప్పనివ్వు. కట్నం యివ్వ కూడదు. కట్నం తీసుకోకూడదు అని మేము నిర్ణయించుకున్న సంగతి నీకు తెలుసు. కట్నం తీసుకోకుండా ఆదర్శంగా అతడు నిన్ను పెళ్ళి చేసుకుంటే మాకేం అభ్యంతరం లేదు. నిజంగా అతడు నిన్ను ప్రేమిస్తే అతను కట్నం గురించి ఆలోచించకూడదు. ఆశపడకూడదు అవునా..?"

"అవును.."నెమ్మదిగా అంది కుసుమ..

"నీ వయసులోనే నేనొక నిర్ణయాన్ని తీసుకుని దానికి కట్టుబడి మీ నాన్నగార్ని చేసుకున్నాను. మానాన్న దగ్గర నుంచి ఒక్కపైసా కట్నం యివ్వ

జోకుల జంట

ఆత్రేయపురం (కోనసీమ)లో వున్న 'స్నేహ లత సాంస్కృతిక సంఘం వారు ఓసారి 'జోకోదరులు' బాపు, రమణలను ఆహ్వానిం చారు. లుంగీ కట్టుకుని కార్యక్రమానికి హాజరైన ముళ్ళపూడి వెంకట రమణను ఓ సభ్యుడు "అదేమిటండీ? లుంగీతో వచ్చేశారు!" అని కొంచెం ఆశ్చర్యంగా అడిగాడు.

దానికి ముళ్ళపూడి జవాబు..."బొత్తిగా ఏమీ కట్టుకోకుండా వస్తే బాగుండదని!"

నివ్వకుండా నా మాట నిలబెట్టుకున్నాను. చేతనైతే నువ్వు ఆపని చెయ్యి.." సవాల్ చేస్తున్నట్టుగా అంది ఆవిడ.

"అమ్మా మరోసారి చెప్తున్నాను. శేఖర్ నేనూ మనస్ఫూర్తిగా ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోడా నికే నిర్ణయించుకున్నాం. మీలాగే... కానీ మీకూ మాకూ తేడా– నువ్వు మీ నాన్నగారిని కాదని ఆ కుటుంబం ఒదిలి వచ్చేశావు. కాని మా అదృష్టం మాకు మీ ఆశీస్సులూ, శేఖర్ వాళ్ళ నాన్నగారి ఆశీస్సులు కూడా వున్నాయి.. కదమ్మా.."

"అవును.."

"అయితే ఓ సమస్య వొచ్చిందమ్మా.."

"ఏమిటది..."

"కట్నం దగ్గర.."

"నేను చెప్పానుగా సుమా.. కట్నం తీసుకోకూ డదు, యివ్వకూడదు అని మేము నిర్ణయించుకున్న సంగతి..."

"ఇప్పుడు కట్నం కావాలని అడుగుతున్నది శేఖర్ కాదమ్మా..."

"మరి అతని తండ్రా?..."

"కాదు.."

"అతని తల్లా..?"

"కాదు"

"అతని అక్క చెల్లెళ్ళా..?"

"కాదమ్మా కాదు.."

"మరెవరు.."ఆశ్చర్యంగా అడిగిందావిడ..

"నేను...."

"నువ్వా?..."మరింత ఆశ్చర్యపోతూ అడిగింది...

"అవును నేనేనమ్మా..."

"ఎందుకు..."

"కట్నంకావాలని అడుగుతున్నది నేనేనమ్మా.. ఈ ఆస్తిలో వాటా నాకూ రావాలి. ఎందుకో తెలుసా.., యివ్వకపోతే..

"వూ యివ్వకపోతే.. "రెట్టించిందావిడ..

"కోర్టుకు వెళ్ళనక్కరలేకుండా ఈ పద్ధతి. నువ్వు మీ పుట్టింటి నుంచి వొక్క పైసా కూడా తీసు కోలేదు. నిజమే.. అయితే అది ఎందుకోసం .. అది నీ మాట మీద నువ్వు నిలబడాలని.. అంతేకాని ఏదో మంచి పని చేస్తున్నానన్న భావ నతో కాదు.. అక్కడ లోపించిందేమిటో తెలుసా అమ్మా. ముందు చూపు.."

"నాకన్నా నీకు బాగా తెలుసునే.." వ్యంగ్యంగా అంది ఆవిడ.

"అవును.. నేను ఈతరం మనిషినమ్మా. నువ్వు ఆతరం మనిషివి. నువ్వు కాలేజీలో ఫస్ట్‌ప్రైజులు తీసుకున్న దానివి. అందరిముందూ కట్నం యివ్వ ననీ, అలా కట్నం తీసుకోకుండా ఉండేవారినే నువ్వు పెళ్ళి చేసుకుంటాననీ అన్నావు. అలాగే చేసుకున్నావు కూడా. కాని ఫలితమేముంది. నీ ఆదర్శం నీకు ఏమిచ్చింది. ఆత్మ సంతృప్తి.. అంతకు మించి నీకు లభించిందేమిటి.. తాతయ్య ఆస్తిలో నీ వాటా కూడా మామయ్యలే అనుభవి స్తున్నారు. ఆ యింటి ఆడపడుచువని గౌరవిస్తే ఎక్కడ నువ్వు ఆస్తిలో, అమ్మమ్మ నగల్లో వాటా అడుగుతావోనని ఆ విషయమే మరచిపోయారు కాదు, మరిచిపోయినట్లు నటిస్తున్నారు. కనీసం తాతయ్య పోయాకయినా నీకేమైనా యిచ్చారా..?

"నాకు అవసరం లేదు.."

"అవును నేను చెప్పబోయేదీ అదే.. నువ్వు నీమాట పట్టింపుకోసం. ఎందుకమ్మా? నిజంగా లేనివాళ్ళయితే నువ్వన్నట్లు కట్నం ప్రసక్తి వొచ్చి వుండేది కాదు. కాని తాతయ్య లక్షాధికారి. ఆ ఆస్తిలో మూడవ వంతు వాటా నీది. కానీ నీకు యివ్వలేదు. మామయ్యలు వైభోగాలు, వైభవాలు వాళ్ళకుకాని నీకేం మిగిలిందమ్మా?

"సుమా.." ఆవిడ కోపంగా అరిచాననుకుంది. కాని ఆ గొంతులో హఠాత్తుగా ఏదో తెలియని బలహీనత్వం ప్రవేశించి పీలగా ధ్వనించింది.

కుసుమ ఆవిడ వైపు చూసింది పరీక్షగా.

ఆవిడ తలలో ఎక్కువ భాగం తెల్ల వెంట్రు కలు వెండి తీగల్లా మెరుస్తున్నాయి. కళ్ళ క్రింద నల్లటి వలయాలు, ముడతలు పడిన నుదురు, ఏభై ఏళ్ళకే అరవై ఏళ్ళ స్త్రీలా కనిపిస్తోంది. ఆవిడ కుసుమ చూపులకు తట్టుకోలేక పోయింది. నెమ్మ దిగా తలదించుకొంది. ఆవిడ మనఃస్థితిని అర్థం చేసుకొన్నట్టు కుసుమ ఆవిడకి మరింత దగ్గరగా చేరి ఆవిడ చెయ్యి నెమ్మదిగా నొక్కింది.

"అమ్మా.."

"..." ఆవిడ కళ్ళలో సన్నటి కన్నీటి తెర.

అచలత్వంబు జడ ధర్మంబు, చైతన్య ధర్మంబు చలనంబు, తృప్తి సుప్తి –డా. సి.ఆర్.రెడ్డి

"ఈ వుద్యోగంలో పాలికేళ్ళబట్టీ, నీకు సుఖప డడానికి టైమెక్కడిదీ? నిజంగా నీవొంతు వాటా నీకిచ్చినట్లయితే నీకు వుద్యోగానికి రిజైన్ చేసే అవకాశం లభించేది కదూ..? అసలు వుద్యోగం చెయ్యవలసిన అవసరమే వొచ్చేది కాదుకదమ్మా.."

సమాధానం ఏం చెప్పాలో తెలియక ఆవిడ అలాగే చూస్తుండిపోయింది.

"... అక్కడ, అదే మామయ్యల దగ్గర మూలుగుతున్న డబ్బు పంపకమైతే మాకు ఎంతో వుపయోగపడేది కదూ?.. ఎందుకొచ్చినవమ్మా ఈ ఆదర్శాలు? మీరెంత కష్టపడి ఈ స్థితికి వొచ్చారో నాకు తెలుసమ్మా. అన్నయ్యకి చదువు పూర్తయి ఉద్యోగంలో ప్రవేశించాడు. వాడికోసం యిక మీరు ఖర్చు పెట్టవలసిన పనిలేదు. నావొంతు వాటా నాకు కట్నం రూపంలో యిమ్మంటున్నాను. నీలా ఆదర్శమని సుఖపడే రోజుల్ని దూరం చేసుకో లేను. నీకు నీ అన్నదమ్ములు చేసినట్లే నాకు' అన్నయ్య చెయ్యడని గ్యారంటీ ఏమీ లేదుగా. కొడుకైనంత మాత్రాన ఈ ఆస్తంతా వాడే అను భవించాలనీ లేదుకదా? అంతేకాదు శేఖర్ చెల్లికి, తమ్ముడికి యింకా చెప్పాలంటే పుట్టబోయే మా పిల్లలకీ మంచి భవిష్యత్ కావాలి. అందుకోసం డబ్బు కావాలి. ఆ బాధ్యతలతో మేమిద్దరం అనుభవించవలసిన వయస్సులో ఆశలు, సుఖాలు అణచుకొని పొదుపు పొదుపని ప్రతి పని వెనుకా ఖర్చుని లెక్కలేస్తూ కూర్చుంటే ఉపయోగం ఏముం టుందమ్మా.. బాధ్యతలన్నీ తీరేసరికి జీవితాన్ని అనుభవించడానికి అప్పుడు వయస్సు యివ్వగలిగే శక్తి, చురుకుతనం వుండవు. అందుకు నేను కట్నం అడుగుతున్నానమ్మా నిజంగా నువ్వు మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఈ విధంగా ఆదర్శాన్ని నిలబె ట్టుకున్నట్లయితే, నేనూ నీ మార్గాన్నే అనుసరించి వుండేదాన్ని. కానీ, అక్కడ మామయ్యలు అనుభ విస్తున్న తీరు, నువ్వు యిక్కడ జీవిస్తున్న తీరూ చూస్తుంటే నువ్వు తీసుకున్న నిర్ణయం సరైనది కాదేమోననిపిస్తోంది. మీరిచ్చే కట్నం మా భవిష్య త్తుకి పడే పునాది ఖర్చు అనుకోండి..." ఆమె వాక్ప్రవాహం ఆగింది.. శారదమ్మగారు నోటమాట రానట్టు వుండిపోయారు.

"ఈ విషయంలో తొందరేం లేదమ్మా.. నాన్న గారితో కలిసి ఆలోచించు.. నేను చెప్పిన కోణంలో నుంచి కూడా ఆలోచించండి. అని ఆగి... "నేను మా ఫ్రెండింటికి వెళ్ళి నోట్సు తెచ్చుకుంటాను.." అని బయటకి వెళ్ళి పోయింది కుసుమ.

ఒంటరిగా సోఫాలో కూర్చున్న ఆవిడకి కళ్ళ ముందు గతం సినిమారీలులా తిరిగింది.

"వరకట్నం సమర్థనీయమా! కాదా! అన్న విషయం మీద డిబేట్‌లో శారదకు ఫస్ట్ ప్రైజ్ వొచ్చింది. ఆ మర్నాడు క్లాసులో ఫ్రెండ్సందరూ అభినందిస్తుండగా సునీత అనే అమ్మాయి అంది..

"శారదా! నిన్న అంతలా స్పీచ్ దంచేశావు కదా? నిజంగా మగవాళ్ళు అంత దుర్మార్గులంటావా?"

"మెల్లగా అంటావేం.. అవున్నిజమే.. ఈ కాలంలో ఆడపిల్లలన్నా, ఆడపిల్లల తల్లిదండ్రులన్నా ఈ మగ మహా రాజులకు బాగా చులకనయి పోయింది. తాళి.. కాదు కాదు.. పలుపుతాడు బిగించుకొని వాళ్ళ వెంట తలలూపుతూ వెళ్ళినా సరే ఇంకా ఏవేవో తేలేదని, ఇది తక్కువయిందని అది తక్కువయిందని ఆరడి పెట్టడాలూ.. నువ్వి వన్నీ పేపర్లలో చదవడం లేదూ. రోజూ ఎన్ని ఆత్మ హత్యలు.. అన్నీ కేవలం కట్నం గురించే. అసలు ఆడదానికి కష్టాలు పెళ్ళయిన తర్వాతనే ప్రారం భమవుతాయేమోననిపిస్తుంది. అందుకే యిలాంటి పద్ధతులంటే.. నో నాన్సెన్స్.. అయ్ హేట్‌దెమ్.."

"శారదా.. నువ్వు చెప్పింది వినడానికి బాగుంది కాని ఆచరణలో సాధ్య పడుతుందంటావా? నీవు మాత్రం.. నువు కాకపోతే మీ నాన్నగారు కట్నం ఇవ్వరా? కట్నం ఇవ్వకుండానే పెళ్ళి చేసుకుం టావా?...

"యస్.. నిజంగానే ప్రమాణం చేసి చెప్తున్నాను. కట్నం తీసుకునే మగవాడిని పెళ్ళి చేసుకోను." దృఢంగా అంది తను.

"కట్నంలా కాకపోతే మరో విధంగా... అంటే వస్తువుల రూపంలోగాని. వాహనాల రూపంలోగాని అడగవచ్చుగా.. మరో అమ్మాయి రెచ్చగొడుతూ అంది..

"ఏ రూపంలోనూ మానాన్నగారి దగ్గర పైసా కూడా యివ్వనివ్వను. నా కాళ్ళమీద నిలబడి నేనునమ్మిన ఆదర్శాన్ని గౌరవించి, నన్ను నన్నుగా కోరుకునే వ్యక్తినే పెళ్ళి చేసుకుని నా ఆదర్శాలక నుగుణంగా నా యింటిని నా పిల్లల్ని దిద్దుకుం టాను.. నాకు ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉన్నాయి.. మీరే చూస్తారుగా.." సవాల్‌గా అంది.

శారద జగన్నాథరావుగారి ఏకైక పుత్రిక.. జగ న్నాథరావుగారు ఆ పట్నంలో వున్న అతితక్కువ మంది లక్షాధికార్లలో వొకరు. ఆయనకి ముగ్గురు పిల్లలు. యిద్దరు మగపిల్లల మధ్యన పుట్టిన శార దంటే వల్లమాలిన అభిమానం. అందులోనూ ఆ అమ్మాయి పుట్టిన తరువాత ఆయనకు ప్రతి పైసా రూపాయలుగా మారడం ప్రారంభించిందని ఆయన ప్రగాఢ నమ్మకం.

శారద కాలేజీలో స్నేహితురాళ్ళ మధ్య ఆ నిర్ణయం తీసుకున్న తరువాత మరింత శ్రద్ధగా చదివి, ఎమ్.ఏ. కూడా చదివి, ఆ వూళ్ళోనే లెక్చ రర్ పోస్టు కూడా సంపాదించుకొంది. ఆమెని, ఆమె ఆశయాల్ని అర్థం చేసుకుని కలిసి జీవిద్దామన్న కో- లెక్చరర్ సుధాకర్‌ని వివాహం చేసుకుంది.

"నాయుడేమన్నాడో విను"... మన్‌కడ్...!

ప్రఖ్యాత క్రికెటర్ సి.కె. నాయుడు ఆ రోజులలో ప్రత్యర్థి బౌలింగ్‌ను ఏమాత్రం ఖాతరు చేసేవాడు కాడట. "సి.కె. వుయ్ వాంట్ సిక్స్..." అని జనాలు అరుస్తూ వుంటే "ఓ.కే." అంటూ కొట్టి చూపిం చేవాడట. ఒక దేశీయ క్రికెట్ మ్యాచ్‌లో సి.కె. నాయుడు బ్యాటింగ్ చేస్తున్నాడు. అర్థ సెంచరీకి చేరువలో వున్న తరుణంలో వినూమన్‌కండ్ బౌలింగ్ చేస్తున్నాడు. సి.కె. నాయుడి మీద వున్న గౌర వంతో అర్థ సెంచరీ సునాయాసంగా పూర్తి చేసేం దుకు వీలు కల్పిస్తూ "లూజ్ డెలివరీ" వేశాడు వినూమన్‌క డ్. ఆ బంతిని నాయుడు అతి నెమ్మ దిగా ఫీల్డర్ దగ్గరకు ఆడి యిలా అన్నాడట..."ఈ సి.కె. నాయుడు పులులకు గురి పెడతాడు కానీ పావురాలకు మాత్రం గురి పెట్టడు"



వ్యక్తి దృష్టి నుండి సాంఘిక దృష్టి అలవ డవలెను —డా. సి.ఆర్.రెడ్డి